www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 17 ఆగస్టు 2023

5

పారదర్శకంగా అడ్మిషన్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకులాలలో విద్యార్థుల అడ్మిషన్లు పారదర్శకంగా నిర్వహించినట్లు గురుకులాల జిల్లా సమన్వయ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెక్రటరీ సూచనల మేరకు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా కమిటీ ఆధ్వర్యంలో అడ్మిషన్లు చేస్తున్నామని తెలిపారు. ఖాళీలను బట్టి సీట్లు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా బాలికలకు 5వ తరగతికి 119, బాలురకు 246, ఇంటర్మీడియట్లో బాలికలకు 108, బాలురకు 173 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు హెడ్ ఆఫీస్ వారు ఆపేశారని పేర్కొన్నారు. కొండాపురంలో పనిచేసే ఎలక్ట్రీషియన్ ఇప్పుడు అక్కడ లేదని డిసెంబర్ మగపిల్లల స్కూలుకి బదిలీ చేశారని తెలిపారు. ఏట్టి పరిస్థితుల్లో మళ్లీ కొండాపురానికి మార్చరని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఉన్నతాధికారులకు పంపుతామని తెలిపారు.

భారాలు ఆపకపోతే పోరాటం ఉధృతం

రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

- రాస్తారోకోలో సిపిఎం నాయకుల హెచ్చరిక
- ఆందోళనకారుల అరెస్టు, విడుదల

నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలను తక్షణమే ఆపకపోతే రానున్న కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ హెచ్చరించారు. బుధవారం పాత బస్టాండ్‌లోని పూలే సర్కిల్ వద్ద సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భారాలను తక్షణమే ఆపాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులపై ప్రతినెలా 14 నెలలుగా విద్యుత్ వినియోగార్జీలకు అదనంగా 25 నుంచి 80శాతం అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. వినియోగదారుడు ప్రతినెల సక్రమంగా బిల్లు చెల్లిస్తున్నప్పటికీ పాత బకాయిల పేరుతో మళ్లీ అదనపు ఛార్జీలు విధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలకు వినియోగదారుడు ఏమాత్రం బాధ్యుడు కాదన్న విషయాన్ని ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ వినియోగఛార్జీలు మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా అదనంగా రకరకాల పేర్లతో భారం మోపడం తగదు అన్నారు. ఒకవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను భరించలేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మరోవైపు విద్యుత్ అదనపు ఛార్జీల పేరుతో ప్రజానీకం మీద భారం మోపుతుందన్నారు. ఈ భారాలు ఇంతటితో ఆగవని, 2025 వరకు ఈ కొనసాగే ప్రమాదం ఉందని అన్నారు. సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులు రోజురోజుకు దిగజారుతున్న ప్రస్తుత పరిస్థితిలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని విద్యుత్ ఛార్జీల భారాన్ని ఉపసంహరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న భారాలను భరించే ఒడుకు ప్రజానీకం సిద్ధంగా లేరని అన్నారు. రాస్తారోకో సందర్భంగా వాహనాలు పెద్ద ఎత్తున నిలిచాయి. అనంతరం 1టౌన్ సిఐ నాగరాజు ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తర్వాత వ్యక్తిగత పూచీపై విడుదల చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, పాపిరెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్ర శేఖర్, ఓబులేసు, పారుక్ హుస్సేన్, మహబూబ్ తార, జమీల, రమాదేవి, కామేశ్వరమ్మ, గోపాల కృష్ణయ్య, ఒబులయ్య, అన్వర్, నారాయణ రెడ్డి, షాకీర్, విజయ, బలపనూరు శ్రీను, నాయుడు, శ్రీను, నాగరాజు, చాంద్ బాషా, ఉదయ్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి : కలెక్టర్

ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, బిఎల్ఒలు, రాజకీయ ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ప్రజాశక్తి-కడప రూరల్

జిల్లాలో చేపడుతున్న ఓటర్ల ఇంటింటి సర్వే ప్రక్రియలో బిఎల్ఒలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం–2024'కు సంబంధించి ఇంటింటి పరిశీలనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌పై కలెక్టర్, ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో తమ పేర్ల తొలగింపుకు సంబంధించి ఎవ్వరు కూడా ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చేయాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వేపై నియోజకవర్గ మండలాల ప్రత్యేక అధికారులు ఈ నెల 21లోగా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. సర్వేకు బిఎల్ఒలతోపాటు, బిఎల్ఎలు మాత్రమే వెళ్లాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రోజూ నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్ఒలతో కలిసి పరిశీలించాలన్నారు. మండలానికి సంబంధించి తహశీల్దార్, డిటి, ఎలక్షన్ డిటి, బిఎల్ఒలు, బిఎల్ఎలు వారి జాబితా ఫోన్ నెంబర్లు ప్రత్యేక అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్ని గృహాలు పరిశీలించారు. ఎంత మందిని కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది ఓటర్లను డిలీట్ చేశారు. ఎంత మంది ఓటర్లు బదిలీ అయ్యారు అను వివరాలు రోజూ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరమూ జనవరిలో ఓటరు జాబితా విడుదల చేస్తారని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో ఎక్కించడం, చనిపోయిన, వివాహమైన వారిని తొలగిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని పూర్తి అంగవైకల్యం కలిగిన వారిని పిడబ్ల్యుడి ఓటర్లకు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ప్రతి బిఎల్ఒ దగ్గర బిఎల్ఒ రిజిస్టర్ ఉండాలన్నారు. ఫారం–6 ద్వారా 18ఏళ్ల నిండిన వారికి కొత్త ఓటరుగా దరఖాస్తు చేయాలని, ఫారం–7 ద్వారా చనిపోయిన లేదా వివాహమైన వారిని తొలగిస్తారని, ఫారం–8 చిరునామా మార్పులు, మైగ్రేషన్, షిఫ్టింగ్ కోసం ఉపయోగించుకోవాలని చెప్పారు. సమావేశంలో ఇఆర్ఒలు, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డిఒలు వెంకట రమణ, ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న దస్తగిరిరెడ్డి

మైదుకూరు పసుపు కొనుగోలు కేంద్రంలో చోటు చేసుకున్న అక్రమాలు అవినీతి పై సమగ్ర విచారణ జరిపించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి తెలిపారు. బుధవారం రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు పసుపు కొనుగోలు కేంద్రంలో అక్రమాలు, అవినీతి పెద్ద ఎత్తున చోటుచేసుకుందని చెప్పారు. ఇందులో డిసిఎంఎస్, మార్క్‌ఫెడ్ మేనేజర్ల అండదండలతోనే అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. వారిపై విచారణ కమిటీ విచారించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాసిరకం పసుపు కొనుగోలు చేశారని, వాటిని గోడౌన్స్ పంపిన తర్వాత తిరస్కరణకు గురయ్యాయని పేర్కొన్నారు. రైతులకు తెలియకుండా అమ్ముకోవడం చాలా అన్యాయమని తెలిపారు. పసుపు అక్రమాలపై కలెక్టర్ విచారణ కమిటీని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా, రాజకీయాలకతీతంగా విచారణ కమిటీ విచారించి రైతులను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. విచారణ కమిటీకి ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ పూర్తి ఆధారాలు, వీడియోలు, ఆడియోలతో నివేదికను అందిస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి గీత

మినీ మేనిఫెస్టోను పంపిణీ చేస్తున్న భూపేష్‌రెడ్డి

జిల్లా విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి

విద్యాశాఖ కమిషనర్‌కు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ, పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఫిర్యాదు

విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న యుటిఎఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల ఉపాధ్యాయ బదిలీలు, ఉదోన్నతులలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై తక్షణం విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన జిల్లా విద్యాశాఖాధికారి వై.రాఘవరెడ్డిపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కమిషనర్‌ను యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కోరింది. బుధవారం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.లక్ష్మణరావు, షేక్. సాబ్జీతో కలిసి యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు పాఠశాల విద్య రాష్ట్ర కమిషనర్ ను కలిసి జిల్లా డీఈవో అవినీతి, అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఇటీవల బదిలీలు, ఉద్యోన్నతుల ప్రక్రియలో కడప జిల్లా విద్యాశాఖాధికారి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. పిఎస్ హెచ్ఎం లకు నిబంధనలకు విరుద్ధంగా రివర్షన్ ఇచ్చి 16శాతం హెచ్ఆర్ఏలో అక్రమంగా నియమకాలు చేపట్టనన్నారు. ఉద్యోగోన్నతి పొందిన కొంతమంది ఉపాధ్యాయులకు వారి కోరిక మేరకు రివర్షన్ ఇచ్చి వారికి కూడా 16శాతం హెచ్ఆర్ఏ లో స్థానాలను కట్టబెట్టాడన్నారు. ఉపాధ్యాయులను దూషించడం, వేధించడం ఆయనకు నిత్య కృత్యంగా మారిందన్నారు. ఫిర్యాదులోని అంశాలపై తక్షణం విచారణ జరిపించాలని, ఇప్పటికే కడప ఆర్జేడి చేపట్టిన విచారణ రిపోర్టును తెప్పించుకుని, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు చేపట్టిన మూడు నెలలకే విద్యాశాఖ సర్దుబాటు చేపట్టడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బదిలీ, ఉద్యోగోన్నతి ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిష్కారం కాకుండానే పని సర్దుబాటు చేపట్టడం యుటిఎఫ్ పక్షాన వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. 117 జీవో పేరుతో విద్యా వ్యవస్థలో గందరగోళం సృష్టించడం తగదని, పని సర్దుబాటు చర్యలను విరమించుకోవాలని కోరారు.

జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

పోరుమామిళ్ల : బదిలీలు, ఉ ద్యోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు మూడు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకూ జీతాలు చెల్లించకపోడం అన్యాయమని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌టియు భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ఉద్యోగోన్నతలు పొందిన వేలాది మంది ఉపాధ్యాయులు వారు పనిచేసే స్థానాలలో కేడర్ స్ట్రెంత్ అప్డేట్ కానందున మూడు నెలలుగా జీతాలు రాక ఆర్థిక సమస్యలతో అల్లాడుతున్నారని వాపయారు. కేవలం జీతాల మీద ఆధారపడి జీవించే వేతన జీవులకు సకాలంలో జీతాలు అందించాల్సిన బాధ్యతను విస్మరించడం సరి కాదన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మెండుగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలోనూ కూడికలు, తీసివేతలతో కూడిన కేడర్ స్ట్రెంత్ అప్డేషన్ ప్రక్రియకు సుమారు రెండు నెలల సమయం సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బాలరాజు, వాకా చంద్రశేఖర్ సీనియర్ నాయకులు ఎం.రామకృష్ణారెడ్డి, బి. సుబ్బారెడ్డి, జనార్ధన్ శెట్టి జిల్లా నాయకులు నారాయణరెడ్డి, విజయభాస్కర్, పుల్లారెడ్డి, రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య, కో–కన్వీనర్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డికి 'ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' పురస్కారం

ప్రజాశక్తి - కడప అర్బన్



విద్యా రంగానికి చేసిన సేవలకు, వేలమంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన సాయిబాబా విద్యాసంస్థల చైర్మన్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రరెడ్డిని మారిషస్ ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెంట్ మైండ్ ట్రస్ట్ సంస్థ 2023 సంవత్సరానికి 'లీడర్‌షిప్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' విభాగంలో ' ఎక్సలెన్స్ ఇన్ స్కూల్ ఎడ్యుకేషన్' అవార్డుకు ఎంపిక చేసింది. ఈనెల 23న మారిషస్ దేశ సెక్రటేరియట్‌లో నిర్వహించే ప్రత్యేకమైన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షులు పృథ్వీరాజ్ సింగ్ చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్ర మంలో మారిషస్ దేశ విద్యా శాఖ మంత్రి, ఇతర మంత్రులు ఉన్నతాధికారులు పాల్గొంటారు. ఈ పురస్కారం లభించడం పట్ల ఎమ్మెల్సీ హర్షం వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగ్గఆ సాయిబాబా విద్యాసంస్థలను ఉన్నత విలువలతో నడుపుతూ, ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఎన్నో వేల మంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో నిలి పామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాల యాజమాన్య అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా విద్యాసంస్థలకు అందించిన సేవలకు గాను లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు. సందర్భంగా మారి షస్ ప్రభుత్వానికి, ఇంటలిజెంట్ మైండ్ ట్రస్ట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ యూనియన్ నాయకులకు నోటీసులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నాయకుడికి నోటీసు అందజేస్తున్న కానిస్టేబుల్

విద్యుత్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని స్ట్రగుల్ కమిటీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్ర మానికి ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీ సులు అడ్డు కుంటున్నారు. మండల పరిధిలోని ఆర్‌టి పిపిలో స్ట్రగుల్ కమిటీకి మద్దతు ప్రకటించిన సిఐటియు, ఎఐటియుసి, హెచ్ఎంఎస్ యూనియన్లకు సంబంధించిన కొండారెడ్డి, వెంకటస్వామి, నాగేంద్ర, విజయ్, సాంబశివరెడ్డి, శివయ్య జిల్లా దాటి వెళ్లకుండా పోలీసులు బుధవారం నోటీసులను జారీ చేశారు. స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న విజయవాడలోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించోయే మహా ధర్నా కార్యక్రమానికి ఎవరూ వెళ్లేందుకు అనుమతులు లేవని ఆంక్షలు విధించారు. జిల్లాలో పోలీస్ ఆక్ట్ 30 అమలులో ఉన్నందున ఎవరూ కూడా ధర్నా కార్యక్రమానికి వెళ్ళరాదని, కాదని ధర్నా కార్యక్రమానికి వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు నోటీసులను జారీ చేశారని యూనియన్ నాయకులు అన్నారు.

'గునిశెట్టి'కి ఇండియన్ ప్రైడ్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి - కడప అర్బన్

గునిశెట్టిని సత్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నగరానికి చెందిన ప్రముఖ విద్యా నిపుణులు గునిశెట్టి శ్రీనివాసులుకు ప్రఖ్యాత ఇండియన్ ప్రైడ్ అవార్డు అందుకున్నారు. అజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర సాంస్కృతిక శాఖఖాద్వర్యంలో అవార్డుకు ఎంపిక చేశారు. తిరుపతి రీజనల్ సైన్స్ సెంటర్, వే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దుశ్శాలువతో సత్కరించి అవార్డు అందించారు. ఈ సందర్భంగా రీజనల్ సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ మాట్లాడుతూ కడప నగరానికి చెందిన శ్రీనివాసులు విద్యా రంగంలో విశిష్ట సేవల ఒదిస్తున్నారని తెలిపారు. కళలు, సాంస్కృతిక, సేవా రంగాల్లో తన ప్రజ్ఞ, పాట వాలతో రాణిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాక్ కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీరాములు, ఆర్‌జెయుపి రాష్ట్ర అధ్యక్షులు గోపాల్, తిరుపతి రైల్వే ఐపిఎఫ్ కె.మధుసూదన్, విద్యారంగ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాల అమలు తప్పనిసరి

ప్రజాశక్తి-కడప రూరల్

బాలల న్యాయ చట్టం తప్ప నిసరిగా పటిష్టంగా అమలు చేయాలని డిస్టిక్ లెవెల్ కన్సల్టేషన్ మీటింగ్ న్యాయ సేవా సదన్ జడ్జి జి.గీతా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ప్రదీప్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో జువెనైల్ జస్టిస్ కమిటీ సిఫార్సులపై చైల్డ్ వైరుధ్యానికి సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జువెనైల్ జస్టిస్ చట్టం, పిల్లల నేరాల నివారణ, సైకాలజిస్టుతో కౌన్సెలింగ్, మళ్లింపు, నిర్బంధానికి ప్రయత్నాలు, నాన్ కస్టడీ ప్రయత్నాలు, పిల్లల పునరావాసం, పునరుద్ధరణ పద్ధతులు, న్యాయమైన విచారణ, పిల్లల స్నేహపూర్వక విధానాలకు హక్కు, వృత్తి నైపుణ్య కోర్సులు, మందుల దుర్వినియోగం, నేర బాధ్యత యొక్క కనీస వయస్సు, క్రిమినల్ మెజార్టీ వయస్సు మొదలగు అంశాలను చర్చించామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో రెండవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.భార్గవి, రాయచోటి అడిషనల్ ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్, కడప దిశ డిఎస్‌పి ఎస్.రమాకాంత్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.ఆర్.సుభాష్ యాదవ్, సైకాలజిస్ట్ పి.వి.సునీత, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.పద్మావతి, పి.నిత్య కుమార్, ఇ.శిరీష, చెన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకట రాముడు పాల్గొన్నారు.

మేసా ప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-కడప సిటీ

మేసాప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ మేసా ప్రసాద్‌ను ఉద్యోగులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేసా ప్రసాద్ తన పదవికి న్యాయం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు వినోద్, జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషవ్వ, ఒకటవ డివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య, ఎస్‌సిసెల్ జిల్లా కార్యదర్శి బండి రమణ, శాంసన్, శివ, ఖాదర్ బాష, నరసింహ పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలకు వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్



వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

యోగివేమన విశ్వ విద్యాలయం పరిధి లోని ఎల్ఎల్‌బి 4వ సెమిస్టర్ పరీక్షలతో పాటు 1,2,3 సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని ఎస్ ఎఫ్ఐ నాయకులు ఇనాయతుల్లా కోరారు. బుధవారం వైవీయూ పరీక్షల అధికారి ఈశ్వ రరెడ్డికి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ సప్లిమెంటరీ పరీక్షలతో పాటు రీవ్యాల్యుకేషన్ ఫీజులు రూ.800 ఉందని, దీనిని తగ్గించాలని కోరారు. దీనిపై పరీక్షల అధికారి సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్క్ష్మి నాయకులు గురుశేఖర్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - మైలవరం

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నవాబుపేటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాలను మోపుతూ సమస్యలను ,రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని అన్నారు టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను, నిరుద్యోగ భృతి కింద యువతకు రూ. 3 వేలు ఇస్తుందని చెప్పారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని, తనను జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొసా సెల్ ప్రధాన కార్యదర్శి కొండయ్య యాదవ్, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి రాజమణి రెడ్డి, గంగాధర్ రెడి, పెద్ద కొమెర్ల ఇల్లూరి వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, దేవగుడి కుటుంబాలు అభిమానులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)** : టిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు గ్యారెంటీ కలిగించేలా తెలుగుదేశం పార్టీ ముందస్తు మానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో మస్తాన్ గోలే, కరిముల్లా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి,సుర సుర శ్రీనివాసులు,39 వార్డు పాణ్యం సుబ్బరాయుడు, ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ ,టింబర్ డిపో షఫీ, కదీర్, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు తమటం భరత్ కుమార్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన ఉత్పత్తులు మాత్రమే విక్రయించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వ అనుమతి పొందిన ఉత్పత్తులు మాత్రమే రైతులకు విక్రయించాలని మైదుకూరు ఎడిఎ కృష్ణమూర్తి పురుగుల మందు దుకాణదారులకు సూచించారు. మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ఎరువులు, పురుగుల మందు దుకాణదారులు లైసెన్స్ కాలపరిమితి, స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. అనుమతి పొందిన ఉత్పత్తులు మాత్రమే అమ్మాలని డీలర్లకు సూచించారు. కొన్ని దుకాణాల్లో సరైన పత్రాలు లేని దుకాణాల్లో అమ్మకాలు నిలుపుదల చేసినట్లు చెప్పారు. ఎ రూ.1,30,000 విలువైన ఎరువులు, రూ.1,52,000 విలువైన పురుగుల మందుల ఉత్పత్తులు, విక్రయాలు నిలుపుదల చేశామని పేర్కొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న విద్యుత్ ఎస్ఇ

నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు : ఎస్ఇ

ప్రజాశక్తి - ముద్దనూరు

విద్యుత్ అంతరాయాన్ని తగ్గించి ప్రజలకు, రైతులకు నిరంతరమూ నాణ్యమైన విద్యుత్ అందేలా చూడాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎస్.రమణ సిబ్బందికి సూచించారు. మండలంలోని ఉప్పలూరు విద్యుత్ ఉప కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం విద్యుత్ వినియోగదారులతో సమావేశం నిర్వహించి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఉప్పలూరు ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కరించి నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని గ్రామస్తులు, రైతులు కోరారు. విద్యుత్ అంతరాయానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ పంట పొలాల రక్షణ కోసం విద్యుత్ కంచెను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొంత అంతరాయం ఏర్పడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. పొలాలకు విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై, కంచె ఏర్పాటు చేసే రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించడం, ఒరిగిన స్తంభాలు, లూజుగా ఉన్న లైన్ల యుద్ధ ప్రాతిపదికన సరి చేయాలని చెప్పారు. ప్రజలకు విద్యుత్ సమస్య ఏర్పడితే పరిష్కారం అయ్యేంతవరకు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించి, పనిచేయని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. విద్యుత్ ప్రమాదాలపై తీసుకోవాల్సిన భద్రతపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు నియంత్రించి ప్రజలకు అవసరమైన ప్రదేశంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలన్నారు. పగటి వేళ వీధిలైట్లు వెలగకుండా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు విద్యుత్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసులరెడ్డి, డిఇలు సుబ్రహ్మణ్యం, శేషగిరి బాబు, ఎఇ శ్రీనివాసరావు వర్క సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసిని పరామర్శించిన భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని తిప్పలూరు మాజీ ఎంపిటిసి వడ్డెమాను పుల్లారెడ్డిని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి బుధవారం పరామర్శించారు. 20 రోజులుగా అనారోగ్య కారణాల వల్ల కడపలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జయ్యారు. ఆయన స్వగ్రామమైన సుంకేసులకు వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులతో అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల జయరామిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

18న సీజ్ చేసిన వాహనాలకు వేలం పాట

ప్రజాశక్తి-జమ్మలమడుగు

వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహించనున్నట్లు జమ్మలమడుగు ఎస్ఇబి ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్. లత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 18న జమ్మలమడుగు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాస్ పర్యవేక్షణలో వేలం పాట నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆధార్ కార్డు, ఏదైనా ప్రూఫ్ తీసుకొని వేలంలో పాల్గొనవచ్చన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉమ్మడి జిల్లాలోని రాయచోటి పోలీస్ స్టేషన్‌లో హోమ్‌గార్డుగా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన కె.నాగమల్ల రెడ్డి కుటుంబానికి ఎస్పీ అన్బురాజన్ రూ.2.10 లక్షల ఆర్థిక సాయం చేశారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో చెక్కును మృతుని కుమారులు పవన్‌కుమార్, పవన్ కుమార్ రెడ్డి, కుమార్తె ప్రసన్న లక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ యోగక్షేమాలు, వారి విద్య గురించి విచారించారు. బాగా చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ విశ్రాంతి నిధి నుంచి ఈ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్ఐ అప్పలనాయుడు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ పాల్గొన్నారు.

నిజాయితీకి మారుపేరు 'కోట్ల'

ప్రజాశక్తి - వేంపల్లె

నీతికి నిజాయితీకి మారు పేరు మాజీ సిఎం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి 103వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాయర్‌గా, రైతుగా, క్రీడాకారుడిగా, రాజకీయ నాయకుడిగా, పరిపాలనాదక్షుడిగా కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి రాణించారని చెప్పారు. ఆయన వ్యక్తిత్వం హిమాలయాల వలె ఉన్నతమైంది అన్నారు. కోట్లది రూపాయలు సంపాదించుకోవలసిన పోయిన కోట్లది మంది అభిమానులను విజయ భాస్కర్ రెడ్డి సొంతం చేసుకున్నారని చెప్పారు. పదవులకే గౌరవ వన్నె తెచ్చిన వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్, బాలు సుబ్బరాయుడు, ఐద్రి, రామకృష్ణ, నరసింహారెడ్డి, వేమయ్య, రవి పాల్గొన్నారు.

వ్యాసరచనలు ఎంతో అవసరం

ప్రజాశక్తి-కొండాపురం

విద్యార్థులకు వ్యాసరచనలు ఎంత అవసరమని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ యస్.అస్గర్ అన్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ శివసాయి గ్లోబల్ హై స్కూల్‌లో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి భావ వ్యక్తీకరణకు వ్యాసరచన పోటీలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ వ్యాసరచన చేసే విధంగా వైఖరిని పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ తేజేశ్వర రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ సాంబశివుడు యాదవ్, హెడ్మాస్టర్ కిషోర్ రెడ్డి, ఉపాధ్యాయులు, బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలి

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు పట్టణంలోని ఎస్‌టి గురుకుల పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో ఎస్టీ గురుకుల పాఠశాలలో ఏడాదిగా రెగ్యులర్ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సబ్జెక్టు ఉపాధ్యాయులను నియమించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. పలుమార్లు నిరసనలు, ఆందోళనలు చేపట్టినప్పటికీ డిప్యూటేషన్ ప్రకారం అరకొర ఉపాధ్యాయులను నియమించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నేటి నుంచి 'గండి'లో శ్రావణమాసోత్సవాలు

నాలుగు శనివారాలపాటు ప్రత్యేక పూజలు
అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు

ప్రజాశక్తి -చక్రాయపేట

పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట మండలంలో పాపాగ్ని నది ఒడ్డున వెలసిన గండిక్షేత్రంలోని వీరాంజనేయ స్వామి శ్రావణ మాసోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈనెల 17 నుంచి అంగరంగవైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి, ఆలయ చైర్మన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈనెల 19న మొదటి, 26న రెండవ, సెప్టెంబర్ 2న మూడవ, 9న నాల్గవ శ్రావణ శనివారాల్లో ఉత్సవాలుంటాయన్నారు.

విద్యుత్ దీపాలతో వెలుగొందుతున్న ఆలయం

ఎత్తైన కొండల నడుమ పాపాగ్ని..

ఆలయానికి సమీపంలోనే సుమారు 2 వేల అడుగుల ఎత్తైన కొండల నడుమ పాపాగ్ని నది ప్రవహిస్తూ ఉంటూంది. ఈ సుదర దృశ్యం పలువురిని ఆకట్టుకుంటోంది. గండి క్షేత్రం తీర్థాలలో పాపాగ్ని తీర్థం అతి పవిత్రంగా భావిస్తారు. దత్త మండలాలు ఉన్నప్పుడు కలెక్టర్‌గా పనిచేసిన థామస్ మన్రో విదేశీ యువకుడైనా, భారతీయ సంస్కృతి గురించి అవగాహన లేకపోయినా పవిత్ర హృదయుడుగా ఉండేవారు. అందుకే అతనికి గండి క్షేత్రంలోని స్వర్ణ విజయతోరణం దర్శనం ఇచ్చిందని పలువురు పేర్కొంటున్నారు. .

అలవలపాటి ముకుందరెడ్డి

పాపాగ్ని నదిలో స్నానాలు ఆచరించి అంజన్నను దర్శిస్తే మంచిదంటారు. పాపాగ్ని నది కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా నందిగాను పుట్టి సుదీర్ఘంగా అనంతపురం జిల్లాలో వ్యాపించి చిత్తూరు జిల్లా నుంచి కడప జిల్లాలోకి చేరి పాపాకిలోకి ప్రవహించిన గండి అంజన్న పాదాల వద్ద ప్రవహిస్తూ సంగమేశ్వర వద్ద పెన్నా నదిలో అంతర్భాగమవుతుందని చరిత్ర చెబుతోంది.

గండిలో అంజన్న పంచముఖ విగ్రహం

గండి అంజన్న క్షేత్రానికి చేరుకోవాలంటే..

గండి వీరాంజనేయ స్వామి ఆలయానికి చేరుకోవాలంటే తిరుపతి నుంచి పీలేరు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె మీదుగా గండి క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే కర్నూలు నుంచి వచ్చే భక్తులకు కడప మీదుగా వేంపల్లి, రామాపురం ,లక్కిరెడ్డిపల్లి, చక్రాయపేట, మీదుగా గండి క్షేత్రానికి చేరుకోవచ్చు. అనంతపురం నుంచి వచ్చే వారికి పులివెందల మీదుగా వేంపల్లి, గండి క్షేత్రానికి చేరుకోవచ్చు. జమ్మలమడుగు నుంచి ప్రొద్దు టూరు, ఎర్రగుంట్ల, వేంపల్లి మీదుగా గండికి చేరుకోవచ్చు. ప్రతి ఏడాది ఇతర రాష్ట్రాల నుంచి కూడా తండోపతండాలుగా అత్యధిక సంఖ్యలో యాత్రికులు శ్రావణ మాసంలో ఆంజనేయ స్వామిని దర్శించుకోవడానికి వస్తున్నారు.

స్వామివారి అలంకరణకు తమిళనాడు రాష్ట్రం అంబూరు నుంచి ప్రత్యేక పూల అలంకరణ చేయించారు. ఆలయం, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. యాత్రికులకు సౌకర్యంగా క్యూలైన్లు, తాగునీరు, దాతలచే నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. స్నానం చేయడానికి నదిలో బోర్లు వేయించి షవర్లు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలను టిటిడి వారి సౌజన్యంతో ఒక పెద్ద జర్మని షెడ్డు నిర్మించారు. మొబైల్ టాయిలెట్లు, చలువ పందిళ్లు, పోలీస్ అవుట్‌పోస్టు, వైద్య శిబిరం వంటి సౌకర్యాలు కల్పించారు. యాత్రికుల కాలక్షేపానికి పౌరాణిక నాటకాలు, భరతనాట్యం, తోలుబొమ్మలాటలు, చెక్కభజనలు, కోలాటాలు నిర్వహిస్తారు. వేంపల్లె వైపు నుంచి వచ్చే యాత్రికులకు వీరన్నగట్టుపల్లె నుంచి, రాయచోటి నుంచి వచ్చే వారికి అద్దాల మర్రిక్రాస్ నుంచి గండి క్షేత్రానికి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

ముమ్మరంగా బాలికల పాఠశాల నిర్మాణం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరులోని నంద్యాల రోడ్డు ఆనకుంటలో రూ. 1.44 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. నాలుగు వందల మంది బాలికలున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గదులు లేకపోవడంతో బాలుర పాఠశాల ఆవరణలోనే తరగతులు నిర్వహి స్తున్నారు. నాడు - నేడు రెండో విడత కింద 12 గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గ పరిధిలో నాడు- నేడు రెండో విడత కింద రూ. 30 కోట్లు మంజూరయ్యాయి. పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. పది రోజుల కిందట ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి స్వయంగా పరిశీలించి పనులను త్వరగా చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో నూతన భవనాల్లోకి విద్యార్థులను అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. భవన నిర్మాణ పనులు పూర్తి కాగానే మరు గుదొడ్లు ప్రహరీ ఏర్పాటుకు కూడా వెంటనే చర్యలు తీసు కుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. నూతన భవనం త్వరలో పూర్తయితే విద్యార్థులకు అన్ని రకాలుగా ఉపయోగకరంగా ఉంటుంది.

నూతన బాలికల ఉన్నత పాఠశాల భవనం

దేశాన్ని అమ్మకానికి పెట్టిన మోడీ ప్రభుత్వం : పిసిసి

ప్రజాశక్తి- జమ్మలమడుగు

దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని పిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రాహు కేతువు లాగా దాపురించాయని వాపోయారు. 1947 నుంచి 2014 వరకు 67 ఏళ్ల నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం రూ. 46 లక్షల కోట్లు అప్పు చేయగా, 2014 నుంచి 2023 వరకు కేవలం 9 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వం రూ. 109 లక్షల కోట్ల అదనంగా అప్పు చేసిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, విమానాశ్రయాలు రైల్వేస్టేషన్‌లో ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి లాంటి సంస్థలను అమ్మకానికి పెట్టిందని అన్నారు. వంట గ్యాస్ డీజిల్ పెట్రోల్ ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. మోడీ పాలనలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో మానవ ఇతిహాసంలో కనివిని ఎరగని విధంగా మారణ హోమం చేపట్టారని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేసిందని వాపోయారు. కడప జిల్లాలో సేల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందని, పోలవరం ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు.అనంతరం జమ్మలమడుగు కన్వీనర్ బండి జకరయ్య మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తున్నామన్నారు. జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులుగా సుబ్రహ్మణ్యేశ్వర సుబ్రహ్మణ్యం శర్మ, సుబ్బారావు, ఓబయ్య, జయరాం రెడ్డి, కృష్ణారెడ్డి, యేసయ్య, పుష్ప రాజు, సులోచనమ్మను నియమించామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జానకిరామ్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

'ఉక్కు' సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్

కడప నగరంలో కడప ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో యువజన సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈనెల 18న కడప నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి ఉక్కు సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. బుధవారం ఉక్కు సదస్సు కరపత్రాలను స్థానిక ఐటిఐ కళాశాలలో ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఉక్కు పైన కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందన్నారు. ఇక్కడి ప్రాంత యువత భవిష్యత్ కడప ఉక్కు అన్నారు. యువత భవిత కోసం కడప ఉక్కే ఏకైక పరిష్కారం అన్నారు. ఈ ప్రాంత యువత ఆకాంక్ష కడప ఉక్కు అన్నారు. అధికార,ప్రతిపక్ష పార్టీలు కడప ఉక్కు పై తమ వైఖరి తెలపాలని అన్నారు. కడప ఉక్కు పై కేంద్రాన్ని నిలదీయాలి అన్నారు. కడప ఉక్కును ఆంధ్రుల హక్కుగా కడప వేదికగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం డివైఎఫ్ఐ చేపట్టడం జరుగుతుందన్నారు. సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఉక్కు సాధన ఐక్య వేదిక జిల్లా అద్యక్షులు బి.నారాయణ, మాజీ డివైఎఫ్ఐ నాయకులు జి.చంద్రశేఖర్ హాజరు అవుతున్నారన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని అన్ని కళాశాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాఘవ, సూరి, నవీన్, భరత్ కుమార్ రెడ్డి, చరణ్, చిన్న పాల్గొన్నారు.

IN THE COURT OF THE II Addl. JUNIOR CIVIL JUDGE, KADAPA.
O.S.No. 484/2022

P.Gangadhar. ...Plaintiff
Vs
Bathala Krishna. ...Defendant

NOTICE

పై నెంబరు యొక్క దావా యందు వాది, ప్రతివాది అయిన నీపై రికవరీ ఆఫ్ అమౌంట్‌కు, సూట్ దాఖలు చేసి యున్నారు. సదరు దావా ఈ దినము అనగా 22.09.2023 వ తేదీన వాయిదా వున్నది. అందువలన ప్రతివాది అయిన మీరు తేదీ 22.09.2023న ఉదయం 10.30గం॥లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ సదరు కోర్టునకు వచ్చి ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును. లేనంతట మీ మీద పరోక్షముగా తీర్మానించబడును.

కె.వి.రమణారెడ్డి
వాదిపరం న్యాయవాది,
కడప. సెల్: 9885202686.

రాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No. 142/2020

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, ఎన్జీఓ కాలనీ బ్రాంచ్, ప్రొద్దుటూరు టౌన్ & మండలం. ...వాది
Vs
1. మర్రిబోయిన కిరణ్‌కుమార్, S/o ఓబులేసు, 3/116, చిన్నవరదాయపల్లి, చాపాడు మండలం, కడప జిల్లా మరియు Presently resident of 26/668, రామేశ్వరం, టెలిఫోన్‌కాలనీ, పుల్లయ్యగారి కల్లంస్ట్రీట్, నియర్ ఆరాధ్య స్కూల్, ప్రొద్దుటూరు, కడప జిల్లా.
2. మర్రిబోయిన పవన్‌కుమార్, S/o ఓబులేసు, 3/116, చిన్నవరదాయపల్లి, చాపాడు మండలం, కడప జిల్లా.
3. భూమిరెడ్డి అనితాలక్ష్మి, W/o మునిరెడ్డి, 28/1461, నియర్ మునెయ్యస్వామి టెంపుల్,రామేశ్వరం, ప్రొద్దుటూరు. ...ప్రతివాదులు

సమను

పై నెంబరు దావాను వాది, ప్రతివాదులపైన రూ.1,22,361/-లు రాకోరుతూ దావా దాఖలు చేసి వుంటూ వున్నారు. అట్టి దావాలో ప్రతివాదులు అయిన మీరు తేది:12.9.2023వ తేదీన ఉదయం 10.30 గం॥లకు రాజశ్రీ కోర్టునకు హాజరై మీ తరపున ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేనంతట మిమ్ములను ఎక్స్‌పార్టీగా చేసి పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది: 12/9/2023

వై.నీలకంఠారెడ్డి, ఇ.అన్నపూర్ణ
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు.

మహారాజా శ్రీ గౌరవ ఖమ్మం మొదటి అదనపు జిల్లా కోర్టు నందు
ఓ.ఎస్.నెం 21/2023.

బిట్విన్
శ్రీమతి గండ్లురి విజయలక్ష్మీ. ...వాది
మరియు
చింతా రామాచంద్రారెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
టు
వాది నెం.1
చింతా రామాచంద్రారెడ్డి, తండ్రి:సుబ్బారెడ్డి, వయస్సు: 69సం॥, వృత్తి:వ్యవసాయం, నివాసం: ఇంటి నెం 1/14 , మోనకవరిపల్లి గ్రామం, కమలాపురం మండలం, వై.ఎస్.ఆర్ కడప జిల్లా. ఆంధ్రప్రదేశ్ 516289.

నోటీసు

పైన తెలిపిన వాది, ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు స్వీకరించనందున పైన తెలిసిన న్యాయస్థానం నందు దావా వేసినారు.ఇట్టి దావా వాయిదా ది. 30-8-2023న ఉ॥గం॥ 10.30 ని॥లకు ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని పైన తెల్పిన కోర్టు నందు హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్ష మందు కేసు తీర్మానించబడును.
//కోర్టు వారి అనుమతితో//

సుజిత్ జైస్వాల్, తెల్లాకుల రమేష్‌బాబు
న్యాయవాదులు
ఖమ్మం. సెల్:7416760892.

మహారాజా శ్రీగౌరవ ఖమ్మం మొదటి అదనపు జిల్లా కోర్టు నందు
ఐ.ఏ.నెం.1/2023
ఇన్
ఓ.ఎస్.నెం.21/2023

బిట్విన్ :
శ్రీమతి గండ్లురి విజయ లక్ష్మీ ...పిటిషనర్/ వాది
మరియు
చింతా రామాచంద్రారెడ్డి మరియు ఇతరులు. ...రెస్పాండెంట్స్ /ప్రతివాదులు
టు
రెస్పాండెంట్ నెం.1
చింతా రామాచంద్రారెడ్డి, తండ్రి: సుబ్బారెడ్డి, వయస్సు: 69 సం॥, వృత్తి:వ్యవసాయం, నివాసం: ఇంటి నెం 1/14, మోనకవరిపల్లి గ్రామం, కమలాపురం మండలం, వై.ఎస్.ఆర్ కడప జిల్లా. ఆంధ్రప్రదేశ్ 516289.

నోటీసు

పైన తెలిపిన పిటిషనర్/ వాది, రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు స్వీకరించనందున పైన తెలిసిన న్యాయస్థానం నందు దావా వేసినారు. ఇట్టి దావా వాయిదా ది.30-8-2023న ఉ॥ గం॥ 10.30 ని॥లకు ఉన్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని పైన తెల్పిన కోర్టు నందు హాజరు కాగలరు. లేనియెడల మీ పరోక్ష మందు కేసు తీర్మానించబడును.
//కోర్టు వారి అనుమతితో//

సుజిత్ జైస్వాల్, తెల్లాకుల రమేష్‌బాబు
న్యాయవాదులు
ఖమ్మం. సెల్:7416760892.

అధికారులతో మాట్లాడుతున్న ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఉన్న జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయలు కల్పించాలని ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పాడా కార్యాలయంలో అన్ని మండలాల్లోని ఎంపిడిఒలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలలో నిర్మాణ పనులు ఎంతవరకు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. వేగంగా పనులను పూర్తిగా అయ్యేలా చూడాలని ఆదేశించారు. కాలనీలలో రోడ్డు, నీటి సరఫరా,విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఇంకా పెండింగ్‌లో ఉన్న రోడ్లు పూర్తి చేయాలని చెప్పారు. కొత్త రోడ్లకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నార. కార్యక్రమంలో ఎంపిడిఒలు, అధికారులు, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి- కొండాపురం

ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆర్యోగ కేంద్ర వైద్యులు కడ్టార్ వై. సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లావనూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం రెండవ విడత కొండాపురం సచివాలయం-2లో నిర్వ హించారు. ఇందులో భాగంగా కొక్కంటి రాఘవరెడ్డి ఇంటికి వెళ్లి ఆయ నకు బిపి, షుగర్ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఒలు బాల నరసింహులు, ధనలక్ష్మి, కళావతి, శ్రావణి, కులాయమ్మ, 104 సిబ్బంది రాజేష్‌కుమార్, ఆరోగ్య కార్యకర్త కిరణ్ కుమార్ , పీహెచ్ఎన్ కళావతి,.పి గాయత్రి, ఆశా కార్యకర్తలు, భాస్కరమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి శేఖర్ యాదవ్

సంప్రదాయానికి వ్యతిరేకంగా ఉప ఎన్నిక : ఎంపిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ 13వ వార్డు ఉప ఎన్నిక సంప్రదాయానికి వ్యతిరేకంగా నిర్వహించనున్నారని ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మత్స్య కాలనీలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 13వ వార్డు ఉప ఎన్నికలో పేరం బ్రహ్మానందరెడ్డిని వైసిపి బలపరిచిందని, అదే పార్టీకి చెందిన సర్పంచ్ కొత్తపల్లి సర్పంచ్ శివచంద్రరెడ్డి తన కుమారుడిని రెబల్‌గా బరిలో నిలిపారని పేర్కొన్నారు. నిరంతరం జగన్మోహన్ రెడ్డిని విమర్శించే టిడిపి నాయకుల వద్దకు సర్పంచ్ వెళ్లి మద్దతు అడుతున్నారని ఆరోపించారు. ఓటు కోసం, నోటు కోసం టిడిపి నాయకుల వద్దకు వెళ్లడం సరికాదన్నారు. తమ వద్ద దగ్గర ఫోన్ కాల్స్ రికార్డింగ్స్ ఆధారాలు కూడా ఉన్నాయి. సర్పంచ్ శివచంద్ర రెడ్డికి ఇంత ముసుగు ఎందుకని, టిడిపి నాయకుల ఫొటోలు పెట్టుకుని తిరిగి గెలవాలని సూచించారు. నాయన సర్పంచ్ అయినప్పటి నుంచి కొత్తపల్లిలో రూ.35 కోట్ల పనులు చేశారని, అందులో ఒక్క రూ.లక్ష అయినా మత్స్య కాలనీకి కేటాయించారా అని ప్రశ్నించారు. మత్స్య కాలనీ అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే అభ్యర్థితో విత్ డ్రా చేయిస్తామని సవాల్ విసిరారు. కొత్తపల్లి పంచాయతీలో నెలకొన్న అవినీతి ప్రజల ముందుకు తీసుకుని వెళ్తామని, ధర్మం,అధర్మం రెండిటి మధ్య తేడా ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో స్థానిక నాయకులు వెంకటసుబ్బరాయుడు, రెడ్డిబాష, మణి పాల్గొన్నారు.

గండి క్షేత్రంలో హుండీ లెక్కింపు

చక్రాయపేట : మండలంలోని గండిక్షేత్రం వీరాంజనేయస్వామి హుండీల లెక్కింపులో 77 రోజులకు గాను రూ. 18,95,354 ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ అలవలపాటి ముకుందారెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన లెక్కింపులో అన్నదానం హుండీ ద్వారా రూ. 14,516 , బంగారం 1 గ్రాము 900 మిల్లి గ్రాములు, వెండి 1 కేజీ 240 గ్రాములు వచ్చినట్లు ఆయన వివరించారు . కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్‌జనార్ధన్, చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, పాలక మండలి సభ్యులు రామాంజుల రెడ్డి, రేవతి, అనూష, ఈశ్వర రెడ్డి, శోభ, రెడ్డెయ్య, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఎపిజిబి మేనేజర్ అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండల విజిలెన్స్ కమిటీ ఏర్పాటు

ఎర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం విని యోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాల శాఖ మండలాల వారిగా విజిలెన్స్ కమిటీని పున రుద్ధరించాలని ఆదేశించింది. అందులో భాగంగా పలు రంగాలకు సంబంధించిన దాదాపు 25 మంది సభ్యులతో కూడిన విజిలెన్స్ కమిటీని కలెక్టర్ పునరుద్ధరించారు. ఆ ప్రకారం మండల స్థాయి విజిలెన్స్ కమిటీ చైర్మన్‌గా తహశీల్దార్ నాగే శ్వరరావు, కో -చైర్మన్‌గా మండల ప్రజా పరిషత్ చైర్ పర్సన్ లక్ష్మీదేవిని, సభ్యులుగా మున్సిపల్ చైర్మన్ హర్ష వర్ధన్‌రెడ్డిని, మండల జడ్‌పిటిసి తమ్మిశెట్టి బాలయ్యతో పాటు పలువురు ప్రజా ప్రతి నిధులను, అధికారులను, మీడియా వ్యక్తులను తదితరులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ప్రజా పంపిణీ కార్యక్రమాల పనితీరును, ఆహార భద్రత చట్టం అమలును పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-16)
MVC No.1290/2022

Gurrapu Santhamma & others ... **PETITIONER -V/s-**
Royal Sundaram Gen Ins Co. Ltd ... RESPONDENT

NOTICE TO THE SECOND RESPONDENT

G. Bharath Kumar, S/o Copu Ramakrishna, R/at 8/247, Sreeramulapeta, Proddatur, Cuddapah, Andhra Pradesh-516360. (RC owner of Car No. AP-39-DJ-3067) ... **RESPONDENT 2**

Whereas the petitioner has instituted the above claim petition against you claiming compensation amount of Rs.50,00,000/- Fifty Lakhs only) together with cost and interest for the injuries sustained in the Motor Vehicle Accident occurred on 15-01-2022 at about 09:30 A.M by Car No. AP-39-DJ-3067 belonging to you, infront of Sri Hari Hotel, nearby Golden Valley College, on Angallu Kadiri Main Road, Angallu Village, Kurabalakota Mandal, Andhra Pradesh. Hence take notice and appear before SCCH No.16 on **20-09-2023** at 11:00AM in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the claim petition In default of your appearance on the date and time aforementioned the petition will be heard and disposed off by exparte.

Given under my hand the seal of the court on this 14-08-2023.

By order of the court, Assistant Registrar, Court of Small causes, Bangalore.

Advocate For Petitioner: **ASHA. A**
#6, 2nd Floor, Naidu Layout, Next to Golden Park Apartment, Devarachikkanahalli Main Road, IIM Post, Bommanahalli, Bangalore-560076.